## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.15.09.2018.**

# మహిళా రక్షక్ బృందాలు పట్టుకున్న 40 మంది ఈవ్‌టీజర్‌లకు కౌన్సిలింగ్

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు చూపి వారికి తగు రీతిలో న్యాయం చేసి, మరియు వారికి సాధికారికతను అందించేందుకు, మహిళలకు భద్రత మరియు రక్షణ కలిగించేందుకు “మహిళా మిత్ర” ద్వారా శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ విజయవాడ నగర పోలీస్ శాఖ కృషి చేస్తున్న విషయం విధితమే. ఇందులో భాగంగా నగరంలో సమస్యత్మక ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులను మహిళా రక్షక్ బృందాలు గుర్తించి వారిని అదుపులోకి తీసుకుని, పట్టుబడ్డ ఈవ్‌టీజర్లలో మార్పు తీసుకువచ్చేందుకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్న విషయం విధితమే.

ఈ నేపథ్యంలో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలోని నున్న పొలాలు, కొండపల్లి ఖిల్లా, రామవరప్పాడు బ్రిడ్జి క్రింద, కృష్ణలంక ఘాట్స్, గాంధీ హీల్, గుణదల కొండ వంటి వివిధ ప్రదేశాల్లో మహిళా రక్షక్ బృందాలు అదుపులోకి తీసుకున్న మొత్తం 40 మంది ఈవ్‌టీజర్లకు ది.15.09.2018 మహిళా రక్షణ కేంద్రంలో మహిళా పోలీస్టేషన్ ఏసిపి శ్రీ వి.వి.నాయుడు గారు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్త్రీ యొక్క ఔనత్యం గురించి, ఈవ్‌టీజింగ్ చేయడం వలన జరిగే నష్టాల గురించి తెలియజేయడంతో పాటు పోక్సో, ఇతర చట్టాల గురించి మరియు విధించే శిక్షల గురించి తెలియజేసి, సమాజంలో బాధ్యత పౌరులుగా మెలిగి ఉత్తమ ప్రమాణాలతో ముందుకు వెళ్ళాలని తెలియజేయడం జరిగింది. అదుపులోకి తీసుకున్న వారికి ఎవరికైనా చదువుపై ఆసక్తి లేకపోతే వారి తల్లిదండ్రులను పిలిపించి సలహాలు అందిస్తామని అలాగే వృత్తిపరమైన ఆశయం, ఆశక్తి ఉన్న వారికి కెరీర్ గైడెన్స్ ఇస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

ముఖ్యంగా యువత పెడత్రోవను వదిలిపెట్టి మంచి పనులకు శ్రీకారం చుట్టాలని లేకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈవ్‌టీజర్లకు తెలియజేయడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో మహిళా పోలీస్టేషన్ ఏసిపి శ్రీ వి.వి.నాయుడు మరియు కౌన్సిలర్స్ అయిన నాగేశ్వరరావు, దుర్గాదేవి, మాలతి, లక్ష్మీ, సునీత మరియు మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --